నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023

BHADRADRI KOTHAGUDEM

పేజీలు : 12
PAGES




ఖమ్మంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## స్వరాష్ట్రంలోనే పండుగలకు ప్రాధాన్యం

- పల్లెలకు పట్టం కడుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..
- బతుకమ్మ చీరెల పంపిణీలో జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

వివరాలు IV లో



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

# అదిరే చీర

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం
- గ్రామాలు, పట్టణాల్లో 'బతుకమ్మ చీరెల పంపిణీ షురూ..
- ఖమ్మంలో మంత్రి అజయ్‌కుమార్, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా..
- చీరెలను మురిపెంగా అందుకొని మురిసిన మహిళలు
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు





భద్రాచలం : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



ఆడబిడ్డలకు చీరె అపురూపం.. పండుగ పూట నచ్చిన చీరె కట్టుకుని మురిసిపోతూ ఉంటే ఆ ఇంటికి వచ్చే కళే వేరు.. బతుకమ్మ, దసరా సందర్భంగా ప్రతి ఇంటికీ ఆ కళను తీసుకురావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు అన్నగా ఏటా మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్నారు. వారి మోములపై చిరునవ్వులు పూయిస్తున్నారు. మురిపెంతో చీరెను ముద్దాడే వేడుక తీసుకొచ్చారు. బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 'బతుకమ్మ చీరెల పంపిణీ ప్రారంభమైంది. ఖమ్మం నగరంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పెనుబల్లిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, భద్రాచలంలో ఎమ్మెల్సీ తాతా మధు, మధిర నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లిలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఇల్లెందులో ఎమ్మెల్యే హరిప్రియానాయక్, జూలూరుపాడు, కొణిజర్లలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పంపిణీ చేశారు. వేదికల వద్ద రకరకాల డిజైన్ల చీరెలు.. రంగు రంగుల చీరెలను చూస్తూ మహిళలు సందడి చేశారు. బతుకమ్మ కానుక అందించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

- నమస్తే నెట్‌వర్క్

మధ్య పేజీలో..



పెనుబల్లి : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

# అతివలే అధికం..

**ఉమ్మడి జిల్లా తుది ఓటర్ల జాబితా విడుదల**

- ఖమ్మం జిల్లా ఓటర్లు 11,96,293 మంది
- భద్రాద్రి జిల్లా ఓటర్లు 9,45,094 మంది
- జాబితాను విడుదల చేసిన ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు
- పల్లెల్లో అవగాహన కల్పించి ఓటర్లుగా నమోదు చేయించిన అధికారులు
- ఓటు హక్కు వినియోగంపై దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక అవగాహన



మధ్య పేజీలో..

శాసనసభ ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా యంత్రాంగం పది నియోజకవర్గాల్లో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియను పూర్తి చేసి ఓటర్ల జాబితాను రూపొందించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక ఆల ఓటర్ల జాబితాను బుధవారం విడుదల చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కల్పించిన అధికారులు కొత్త ఓటర్లను నమోదు చేయించారు. ఉమ్మడి జిల్లాలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు.

- ఖమ్మం, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ భద్రాద్రి కొత్తగూడెం, (నమస్తే తెలంగాణ)